# నేటి నుంచి సంయుక్త 2కె 16

ఆనందపురం: వీతం ఇంజినీరింగ్ కళాశాలలో సంయుక్త 2కె 16 వేడుకలను ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు కె.రాజరాజేశ్వరి సోమవారం తెలిపారు.

March 15th 2016 EENADU Edition

# సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి

**ఎన్ఎస్టీఎల్ అసోసియేట్ డైరెక్టర్ రాజా**

**మిందివానిపాలెం (ఆనందపురం) :** ఇంజనీరింగ్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఎన్ఎస్టీఎల్ అసోసియేట్ డైరెక్టరు ఎస్.రాజా చెప్పారు. మిందివానిపాలెంలో ఉన్న వీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సంయుక్త 2కె 16 జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ సాంకేతిక సదస్సులు నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందన్నారు. పోటీ ప్రపంచంలో మంచి నైపుణ్యం ఉన్న వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏయూ ఇన్స్ట్రుమెంటేషన్ విభాగాధిపతి డి.వి.రామకోటి రెడ్డి మాట్లాడుతూ నూతన అంశాలకు ఆధునిక పోకడలను జోడిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చాన్నారు. పేపర్, పోస్టల్ ప్రెజెంటేషన్, మోడల్ ఎక్స్పో, సాంకేతిక క్విజ్‌లు, సర్క్యూట్ డిబగ్గింగ్ రోబో ప్రదర్శనలను ప్రారంభించారు. సుమారు 60 కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కె.రాజరాజేశ్వరి, కన్వీనర్ శ్రీధర్ పట్నాయక్, స్టూడెంట్ కన్వీనర్ అచ్యుత్ నిరంజన్ పాల్గొన్నారు.



**సాంకేతిక ఉత్సవంలో మాట్లాడుతున్న ఎన్ఎస్టీఎల్ అసోసియేట్ డైరెక్టర్ రాజా**

సాక్షి Wed, 16 March 2016
epaper.sakshi.com/c/9132799

# బహుముఖ నైపుణ్యంతోనే పురోగతి

## వీతంలో 'సంయుక్త 2కె 16' ఉత్సవాలు ప్రారంభం

**ఆనందపురం, న్యూస్‌టుడే** : ఆధునిక యుగంలో బహుముఖ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎన్ఎస్‌టీఎల్ అసోసియేట్ డైరెక్టర్ ఎస్.రాజా పిలుపునిచ్చారు. మంగళవారం మిందివానిపాలెం సమీపంలోని వీతం ఇంజినీరింగ్ కళాశాలలో సంయుక్త 2కె 16 పేరిట నిర్వహిస్తున్న సాంకేతిక ఉత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాల ప్రధానాచార్యులు కె.రాజరాజేశ్వరి మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ ఫెస్ట్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, వివిధ సాంకేతిక, క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయన్నారు. సుమారు 50 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ఫెస్ట్ కన్వీనర్ శ్రీధర్ పట్నాయక్, విద్యార్థి కన్వీనర్ దుక్క అచ్చుత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయు ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యుడు డీవీ రామకోటిరెడ్డి, కళాశాల ఛైర్మన్ వి.నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

March 16th 2016 EENADU Edition

# ఇంజనీరింగ్ విద్యతో ఉపాధి అవకాశాలు

## ఎన్ఎస్టీఎల్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాజా

**ఆనందపురం:** ఇంజనీరింగ్ విద్యతో ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చని ఎన్ఎస్టీఎల్ అసోసియేట్ డైరెక్టర్, సైంటిస్ట్ డాక్టర్ ఎస్.రాజా పేర్కొన్నారు. మంగళవారం విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో 'సంయుక్త 2కె16' సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రాజా మాట్లాడుతూ చదువుతున్న విభాగాల్లోనే కాకుండా అన్ని విభాగాల్లోనూ అవగాహన కలిగి వుండాలాన్నారు. ఏయూ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డీఈ రామకోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక విజ్ఞాన పోకడలను తెలుసుకోవాలన్నారు. సదస్సులో భాగంగా విద్యార్థుల పోస్టర్ ప్రజంటేషన్, మోడల్ ఎక్స్‌పో, సాంకేతిక క్విజ్, సర్క్యూట్ డీబగ్గింగ్, రోబో ప్రదర్శలు, కంప్యూటర్ గేమింగ్స్ ప్రధానాకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, కన్వీనర్లు శ్రీధర్ పట్నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

ఆంధ్రజ్యోతి
భీమునిపట్నం
5
విశాఖ సిటీ । బుధవారం 16 మార్చి 2016

# ప్రపంచీకరణతో పోటీపడితేనే భవిష్యత్తు

- విద్యార్థులకు వక్తల సూచన
- ముగిసిన సంయుక్త 2కే16



బహుమతులను అందజేస్తున్న కల్నల్ మణి కుమార్

ఆనందపురం : ప్రపంచీకరణ పోకడలను ఎప్పటికప్పుడు గమనించి వాటికి అనుగుణంగా భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని ఐఐసీ టెక్నాలజీస్(విశాఖ) అధిపతి కల్నల్ మణికుమార్ చెప్పారు. మిందివానిపాలెంలో ఉన్న వీతం ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు జరుగుతున్న 'సంయుక్త 2కే 16' సాంకేతిక ఉత్సవం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కల్నల్ మాట్లాడుతూ పారిశ్రామికంగా దేశం మరో ముందడుగు వేయాలంటే విద్యార్థులు అంకుర పరిశ్రమల స్థాపన దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ కె.రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాన్ని బహిర్గతం చేయడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయన్నారు. సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక, క్రీడా ప్రదర్శనల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి.వి.ఎస్.సూర్యనారాయణ, కన్వీనర్లు వి.శ్రీధర్ పట్నాయక్, యు.రాము, వై.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పది పరీక్షలే

సాక్షి
Thu, 17 March 2016
epaper.sakshi.com/c/9152543

# ‘వీతం’లో ముగిసిన ‘సంయుక్త 2కె16’

**ఆనందపురం:** వీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ‘సంయుక్త 2కె-16’ సాంకేతిక ఉత్సవం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐసీ టెక్నాలజీస్ అధిపతి కల్నల్ మణికుమార్ మాట్లాడుతూ ప్రపంచీకరణ పోకడలకు అనుగుణంగా విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రాజరాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, కన్వీనర్లు వి.శ్రీధర్‌పట్నాయక్, యు. రాము, వై.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఆంధ్రజ్యోతి
5
భీమునిపట్నం
విశాఖ సిటీ । గురువారం 17 మార్చి 2016